

## మహాలక్ష్మికి నెలనెలా నిధులు

- ఆర్టీసీపై భారం పడకుండా నిధులు ఇస్తాం
- చార్జీలు పెంచకుండా ఆదాయ మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ భట్టి విక్రమార్క సూచన

2


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

గురువారం 04, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# రేపు ప్రశాంతి హాస్పిటల్ నూతన భవనం ప్రారంభోత్సవం



- ఉదయం 11.10 గంటలకు లాంచనంగా ప్రారంభించనున్న ముగ్గురు మంత్రులు
- నిపుణులైన వైద్యులచే అన్ని రకాల వైద్య సేవలు..
- ప్రశాంతి హాస్పిటల్ అధినేత డా.భరత్‌బాబు కేసోజు

వనం నాగయ్య, కెరటం న్యూస్

**ఖమ్మం జిల్లా వైద్య రంగంలో** దశాబ్దకాలం నుండి అతితక్కువ ధరలకు అధునాతన వైద్యం అందిస్తూ క్రిటికల్, ఎమర్జెన్సీ కేసుల వైద్యంలో అత్యాధునిక పద్దతుల్లో వైద్యం అందిస్తూ అందరి మన్ననలూ అందుకుంటూ ఒక ప్రభంజనం సృష్టిస్తోన్న ప్రశాంతి హాస్పిటల్ నూతన భవన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు నెహ్రూ నగర్‌లోని శ్రీ రక్ష కొత్త హాస్పిటల్ పక్కన అధునాతన వైద్య సేవలతో, క్యాత్‌లాబ్, అత్యాధునిక ల్యాబ్, ట్రామా సెంటర్, అల్ట్రాస్కాన్, సీటీ స్కాన్ తదితర ఖరీదైన ఎక్విప్ మెంట్‌తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ముందుకు రానుందని ప్రముఖ ఎండీ, జనరల్ మెడిసిన్ వైద్యులు, ప్రశాంతి హాస్పిటల్ అధినేత డా. భరత్‌బాబు కేసోజు అన్నారు. తమ హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందరికీ అందుబాటు ధరల్లో ఉంటూ పేదలకు ఆరోగ్యం పంచుతున్నామన్నారు. మిగతా 2లో..

## పరిమళించిన మానవత్వం

- ఎయిడ్స్ బాధితురాలి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్..

2వ పేజీలో..





## నిజమైన రైతు నేస్తం.. ఎన్ఆర్ఐ సీడ్స్..

2లో..

- ఆమని మిరప రకంతో అత్యధిక దిగుబడులు..
- ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కే.సంబశివరావు..

# రేపు ప్రశాంతి హాస్పిటల్ నూతన భవనం ప్రారంభోత్సవం..

(మొదటిపేజీ తరువాయి..)

లాభాపేక్ష లేకుండా అన్ని వర్గాలకు తమ హాస్పిటల్లో అత్యంత ఖరీద్కెన వైద్యాన్ని సైతం తక్కువ ధరకే అందిస్తూ ప్రజా వైద్యశాలగా గుర్తింపు పొందామన్నారు.

**ప్రశాంతి హాస్పిటల్ను లాంచనంగా ప్రారంభించనున్న ముగ్గురు మంత్రులు..**

రేపు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై రేపు ఉదయం సరిగ్గా 11.10గంటలకు ప్రశాంతి హాస్పిటల్ను ప్రారంభించనున్నారు. వీరితో పాటు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఉమ్మడి జిల్లాలోని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల




కమల్రాజు తదితరులు హాజరుకానున్నారు. వీరితో పాటు అతిథులుగా సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్రావు, ఖమ్మం నగరమేయర్ పూనుకొల్లు నీరజ, ఖమ్మం డీఎంహెచ్ఓ డా.మాలతి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.కంభం పాటి నారాయణరావు, డా.కసుకుర్తి జగదీష్బాబు, 43వ డివిజన్ కార్పొరేటర్ బీజీ క్లెమెంట్, తదితరులు హాజరుకానున్నారు.

**అత్యాధునిక వైద్యం మా ప్రత్యేకత..డా.భరత్బాబు, ప్రశాంతి హాస్పిటల్ అధినేత**

రేపు ప్రారంభోత్సవం కానున్న మా హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ప్రశాంతి హాస్పిటల్ అధినేత డా. భరత్బాబు కేసోజు అన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు అతితక్కువ ఖర్చులో అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్తో పాటు ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్, ఈఆర్సీపీ, స్టంటింగ్, ఎండోస్కోపీ, కొలనోస్కోపీ, బ్రెయిన్ సర్జరీలు, 24గంటల డయాలసిస్, ట్రామా కేర్, లాప్రోస్కోపీ, జనరల్ సర్జన్, డయాలసిస్ సేవలు అందిస్తున్నామని డా. భరత్ బాబు అన్నారు. ప్రధానంగా హాస్పిటల్కు వచ్చే రోగులకు 24గంటలూ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డా. భరత్ బాబు అన్నారు. కార్డియాలజీ విభాగంలో ప్రఖ్యాతిగాంచిన డా.టి హరిప్రసాద్రావు(ఎండీ, డీఎం కార్డియాలజీ ఎస్జేసీఆర్ బెంగళూరు), నెఫ్రాలజీలో మంచిపేరున్న డా.కృష్ణ ప్రసాద్(ఎండీ,డీఎం నిమ్స్), గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో పేరుగాంచిన డా. బి.గౌతమ్ వినయ్(ఎండీ,పీజీఐ ఛండీగడ్, డీఎం(గ్యాస్ట్రో నిమ్స్) ప్రతిష్టాత్మక ఎయిమ్స్లో ఫ్యాకల్టీ) ప్రశాంతి హాస్పిటల్లో 24గంటలు అందుబాటులో ఉంటారు. న్యూరో సర్జరీ స్పెషలిస్టు డా.వి భాస్కర్, యూరాలజీ విభాగంలో డా.వి జీవన్కుమార్, జనరల్ సర్జరీలో డా.హేమంత్ పాటిబండ్ల, ఆర్థోపెడిక్ విభాగంలో డా. రాజ్కుమార్ చింతమళ్ల రోగులకు 24గంటలు అందుబాటలో ఉంటారని ప్రశాంతి హాస్పిటల్ అధినేత డా.భరత్ బాబు కేసోజు అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆహ్వానితులేనని డా.బరత్ బాబు అన్నారు.

# మహాలక్ష్మికి నెలనెలా నిధులు



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని ఆర్టీసీ విజయవంతంగా అమలు చేయడానికి నిధులు ఇస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులపై రవాణా చార్జీల భారం మోపకుండా సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపైన దృష్టి పెట్టి.. నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ)పై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్తో కలిసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు సమీక్ష నిర్వహించారు. టీఎస్ఆర్టీసీ ఆర్థిక పరమైన అంశాలు, మహాలక్ష్మి పథకం అమలు తీరు, ప్రభుత్వ ఆర్థిక సహాయం, తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి సంస్థ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ.. ఈ స్కీం కింద ఇప్పటివరకు 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించడం గొప్ప విషయమని, ఈ స్కీమ్ ను ఇలానే ప్రశాంత వాతావరణంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సీసీఎస్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి.. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి రోజు సగటున 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నా రని, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికె ట్లను మంజూరు చేస్తున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించగా.. రోజు వారీ నిర్వహణకు అవసమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రజల సంస్థ అని.. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సంస్థను బలోపేతం చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై సంస్థ ఆలోచిస్తోందని, టికెట్ ఆదాయంపైనే కాకుండా.. లాజిస్టిక్స్, కమర్షియల్, తదితర టికేటేతర ఆదాయంపైనా సంస్థ దృష్టి పెట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ రామకృష్ణా రావు, టీ ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీ శ్రీనివాస రాజు, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఉప ముఖ్యమంత్రి ఓఎస్డీ శ్రీ కృష్ణ భాస్కర్, టీఎస్ఆర్టీసీ ఈడీలు ముని శేఖర్, కృష్ణ కాంత్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం..

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** అయినవారిని పట్టించుకోని వారున్న నేటి రోజుల్లో అనారోగ్యంతో చనిపోయిన మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మనుషుల్లో మానవత్వం బతికే ఉందని నిరూపించిన ఘటన ఇది వివరాల్లోకి వెళితే... మధిర ప్రాంతంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన నదియా 60 మృతదేహానికి ఆర్కే ఫౌండేషన్ సభ్యులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. బంధువులు రక్తసంబంధీకులు అందరూ విడిచిపెట్టి అనాధగా జీవిస్తున్న నదియా జీవితం అత్యంత దయనీయం. ఎయిడ్స్ సోకటంతో దగ్గరకు తీసే నాధుడు లేక ఆపై మానసిక వికలాంగురాలు కావడంతో అత్యంత దుర్భర పరిస్థితిలో జీవిస్తున్న ఆ వృద్ధురాలుకు ఆర్కే ఫౌండేషన్ సభ్యులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కన్న తల్లి కన్న ఎక్కువగా చూసి చివరకు మరణించిన తరువాత కూడా తమ బాధ్యతను నిర్వహించి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. వృద్ధులకు వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన వారికి ఆర్కే ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరెవ్వరు చేయలేరు అంటూ మధిర ప్రజలు వారి సేవలను కొనియాడారు.

## నిజమైన రైతు నేస్తం..

# ఎన్ఆర్ఐ సీడ్స్




- ఆమని మిరప రకంతో అత్యధిక దిగుబడులు
- ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కే.సంబశివరావు

కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎన్ఆర్ఐ సీడ్స్ వారి ఆమని రకం మిరప విత్తనాలు ఆధునిక పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధించి నిజమైన రైతునేస్తంగా గుర్తింపు పొందాయని ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కే. సంబశివరావు, రీజనల్ మేనేజర్ వూశయ్య అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పెద్ద పోచారం గ్రామంలో ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వారి ఆమని రకం మిరప విత్తనాలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించిన రైతుల పొలాల్లో మంగళవారం రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద పోచారం గ్రామానికి చెందిన పల్లె సోమయ్య అనే రైతు ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వారి ఆమని మిరప రకం విత్తనాలు తన పొలంలో సాగుచేసి మెరుగైన, నాణ్యమైన అధిక దిగుబడులు సాధించారు. ఈ సదర్భంగా కే. సాంబశివరావు, వూశయ్య మాట్లాడుతూ..ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వారి ఆమని మిరప రకం అన్ని రకాల వైరస్లు, తెగుళ్లు తట్టుకునే శక్తి ఉందనీ, ఆధునిక ల్యాబోరేటరీల్లో శాస్త్రీయ పద్ధతుల్లో విత్తనాలను తయారుచేసి రైతులకు అధిక దిగుబడులు వచ్చేలా తయారు చేశారని ఎన్ఆర్ఐ సీడ్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కే.సాంబశివరావు, రీజనల్ మేనేజర్ వూశయ్య తెలిపారు. చుట్టుపక్కల పది గ్రామాల రైతులు ఈ రైతు క్షేత్రాన్ని సందర్శించి, ఆమని విత్తనాలను గురించి హర్షం వెలిబుచ్చారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నల్లి, వైరస్, తెగుళ్లను తట్టుకుని దాదాపు ఎకరాకు 30క్వింటాళ్ల దిగుబడిని ఇస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శన క్షేత్రానికి మాజీ ఎంపీపీ రామస్వామి, వెంకటరెడ్డి, తెలంగాణ ఆగ్రస్ కూసుమంచి అధినేత పోటు సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగిన గార్ల

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి



అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గార్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం నుంచి గార్ల పట్టణ పురవీధులలో భక్తులు భారీ ర్యాలీగా అయోధ్య శ్రీ సీతారాముల అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు, మహిళల కోలాటాలతో నృత్యాలతో అంగరంగ వైభవంగా జరిగిన శోభయాత్ర అనంతరం 20 గ్రామ పంచాయతీ బాధ్యులకు అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ గౌడ్ బిజెపి నాయకులు విమల్ కుమార్ జైన్, కమల్ కుమార్ అగర్వాల్, జస్వంత్ ఠాగూర్, పట్టణ ప్రముఖులు పుల్లగండం రమేష్ బాబు, ఓబిలిశెట్టి కృష్ణ, విశాల్ కుమార్ జైన్, శ్రీనివాస్ గుప్తా, బీరవెల్లి రంగారావు, ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ దంపతులు, అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు వెంపటి దుర్గారావు, కట్ట రమేష్, గంగావత్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతరాలు లేకుండా అందరికీ అక్షరం అందాలని తపించిన స్త్రీమూర్తి సావిత్రి భాయి పూలే!

■ మాలోత్ వెంకట్ లాల్

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

గార్ల మండల కేంద్రంలో జయంతి సందర్భంగా ఘన నివాళులు..దళిత బహుజన స్త్రీలు అభివృద్ధి చెందాలంటే చదువు ఏకైక మార్గమని చాటి చెప్పి మహిళలందరికీ చదువు అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే గారి జయంతిని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సావిత్రిబాయి పూలే మరియు జ్యోతిరావు పూలే గారి విగ్రహాలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ జయంతి కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వకాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రమేష్, దీకొండ రాము, తిర్లాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు జర్పుల పృధ్వి నాయక్, మర్రిగూడెం గ్రామ శాఖ నాయకుడు భానోత్ బిక్కు, మైనార్టీ నాయకుడు మీరా పఠాన్ రాంపురం మాజీ సర్పంచ్ బాదావత్ రవి ,రాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి సాయికుమార్, పట్టణ కాంగ్రెస్ నాయకులు రావుజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల అక్షింతల శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ధర్మశాస్త్ర పీఠం సభ్యులు

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గార్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం నుంచి గార్ల పట్టణ పురవీధులలో భక్తుల భారీ ర్యాలీగా పట్టణంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నా శ్రీ ధర్మశాస్త్ర పీఠం సభ్యులు, శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో అయ్యప్ప స్వామి పీఠం పెట్టుకుని గత నెల రోజుల నుంచి దీక్షలో ఉన్న శ్రీ ధర్మశాస్త్ర పీఠం స్వాములు వెంపటి దుర్గారావు, తోడేటి విజయరాముడు, తానం కొండల్ రెడ్డి, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, తాళ్లూరి రవీందర్, వీరభత్తిని రాము, సూత్రపు జయశంకర్, పందుల నారాయణ, పోలంపల్లి బిక్షపతి, గంగావత్ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.






భాగం సేవా ఫౌండేషన్

## క్యాలెండర్ ఆవిష్కరణ

■ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి

భాగం సేవ ఫౌండేషన్ వారి 2024 క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు. ఈ క్యాలెండర్ ను స్థానిక ఎస్ ఐ సాయికుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన భాగం సేవ ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సేవలు ఆచరణతో పాటు అభినందనీయం అన్నారు. ఈ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఫౌండేషన్ ద్వారా కొన్ని గ్రామపంచాయతీలలో సేవలందించారు. ఆర్థికంగా వెనుకబడిన యువతకు చదువులలో క్రీడలలో భాగం సేవ ఫౌండేషన్ చేయూతనందిస్తూ సేవలను విస్తృతం చేస్తుంది. పలువురుకు ఆదర్శంగా నిలుస్తున్న ఫౌండేషన్ సేవల పట్ల మేధావులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ భాగం పాపారావు భాగం నాగేశ్వరరావు కావూరి వెంకటరావు బొబ్బిళ్ళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడెపుడి భవనంలో సావిత్రిబాయి పూలే 193జయంతి వేడుకలు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే 193 జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈరోజు మధిర బొడిపుడి భవన్ లో వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన సీపీఎం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు ఆమె చేసిన అనేక సేవ కార్యక్రమంలను కొనియాడారు. ఈ సీపీఎం పార్టీ మధిర పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి, సీఐటీయూ జిల్లా ఉపధ్యక్షుడు శీలం నరసింహారావు,తెలగ్రోలు రాధ కృష్ణ,పడకంటి మురళి, మద్దాల ప్రభాకర్,వడ్రాణపు మధు, నరసింహారావు పాల్గొన్నారు.





## బాణాపురంలో ప్రజాపాలన సక్సెస్

ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి



ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, బాణాపురంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డుల్లో భాగంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా పాలన సభను ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముదిగొండ మండల తహసీల్దారు వై. రామా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ 6 గ్యారంటీల కార్యక్రమం చాలా ముఖ్యమైనదని, ప్రజలందరూ ఒకరికొకరు సహాయపడుతూ, ఎలాంటి ఇబ్బందులు పడకుండా విజయవంతం చేయాలన్నా రు. ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ పంచాయతీ సెక్రటరీ కి తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమం లో బాణాపురం గ్రామ సర్పంచ్ ఆవుల, రమా లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ చింతకాయల, రామారావు, బాణాపురం గ్రామ సెక్రటరీ నాగమణి, గ్రామ పెద్దలు, సీనియర్ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి

కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి

గార్ల మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి, సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు గార్ల సెంటర్ లోని జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద వేడుకలు జరిపి సావిత్రిబాయికి మరియు జ్యోతిరావు పూలేకు పూలదండలు వేసి జోహార్లు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం తరఫున జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు కందునూరి కవిత, పాల్గొని భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పనిచేశారని, అంటరానితనం కొరకు, కులం నిర్మూలన కొరకు, దురాచారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారని, బాల్య వివాహాల రద్దు కొరకు కృషి చేశారని భర్త మరణించిన సమయంలో భర్తకు నిప్పంటించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే అని బడుగు బలహీన వర్గాల కొరకు సామాజిక సేవలో అనేక సంఘాలు ఏర్పాటుచేసి పోరాటాలు చేశారని ఈ విధంగా అనేక సంస్కరణలకు స్త్రీలకు గుర్తింపు భారతదేశంలో సావిత్రిబాయి తెప్పించారని, భారతదేశంలో మహిళల కొరకు ఎనలేని కృషి చేశారని కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ శోభ, కందుకూరి పద్మ, గంగాధరి స్వరూప, బత్తుల వెంకటరమణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ కేవైసీ ఆన్లైన్‌ను ఇంటింటికి తిరిగి చేయాలి

■ గ్యాస్ ఏజెన్సీలకు ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుల యర్రాశ్రీకాంత్ విజ్ఞప్తి

ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎల్పిజి గ్యాస్ కలెక్షన్స్ కేవైసీని ఆన్లైన్లో అప్డేట్ కలెక్షన్ ఉన్న వారిఇంటింటి తిరిగి గ్యాస్ ఏజెన్సీల ద్వారా అప్డేట్ చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని. గ్యాస్ ఏజెన్సీలను కోరారు. గ్యాస్ బుక్కులో పేర్లను అప్డేట్ చేసుకోవడం కోసం ప్రజలు ఒక్కొక్క ఏజెన్సీ దగ్గర వందలాదిమంది రోజు ఉదయం నుంచి సాయంత్రం దాకా ఉంటూ ఏజెన్సీల వద్ద పడిగాపులు కాస్తున్నారు. అనేక మందికి షుగరు బిపి జబ్బులతో ఉన్న వారు ఏజెన్సీల వద్ద క్యూలైన్లో నిలబడి కళ్ళు తిరిగి పడిపోతున్నారు వారికి ఎలాంటి సదుపాయాలు ఏజెన్సీ వారు కల్పించడం లేదు ఏజెన్సీలో వస్తున్న మహిళలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. టెంట్లు లేవు మంచినీటి సౌకర్యం లేదు మరుగుదొడ్ల సౌకర్యం లేదు చాలా ఇబ్బందులు గురవుతున్నారు ప్రభుత్వం వెంటనే మరియు గ్యాస్ ఏజెన్సీస్ వారు కూడా ఇంటింటికి




తిరిగి కేవైసీని ఆన్లైన్ ఇంటి వద్ద నుంచి చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యం చూడాలని సిపిఎం పార్టీ ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జ్ యర్రా శ్రీకాంత్ అన్నారు ఈరోజు ఖమ్మం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ సిపిఎం పార్టీ నాయకులు వై విక్రం అధ్యక్షుడు జరిగింది. ఈ సమావేశంలోయర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అప్లికేషన్స్ తీసుకోవడం కొనసాగుతుంది ప్రతి అప్లికేషన్‌ని సంపూర్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాళ్ళందరికీ పథకాలు అమలు అయ్యేటట్టు రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు చూడాలని అందించిన ప్రతి అప్లికేషన్ జాగ్రత్తగా ఆన్లైన్ చేయాలని ప్రభుత్వాన్ని అధికారులని కోరారు గ్రామాలలో డివిజన్లో ఇచ్చిన తేదీ కాకుండా ఎమ్మార్వో కార్యాల వద్ద మున్సిపల్ కార్యాల వద్ద ఆరో తేదీ వరకు తీసుకోవాలని కోరారు ఇంకా ఈ సమావేశంలో ఖమ్మం నియోజవర్గ సిపిఎం నాయకులు ఎర్ర శ్రీనివాసరావు ఎం ఎ జబ్బర్ ఎస్ కే వి ఏ మీరా బోడబట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు



## గూడెల్లి వైకుంఠం సేవలు మరువలేనివి

### -మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

గూడెల్లి వైకుంఠం సేవలు మరువలేనివని మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు అన్నారు బుధవారం మధిరలో జరిగిన గూడెల్లి వైకుంఠం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గూడేల్లి నాగరాజుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనా ధని కుమార్ దారా బాలరాజు, షేక్ జహంగీర్, యన్నం కోటేశ్వరావు, ఎర్రగుంట రమేష్, గుండె మెడ బాలాజీ, సిద్ధంశెట్టి సందీప్, బిట్రా ఉద్దండయ్య, కోట డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## మధిర 17వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిన తహసిల్దార్ వెంకటేశ్వర్లు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

సోమవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డ్ లో సాయిబాబా గుడి పక్కన రోడ్లో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు మరియు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 3 వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 15 వార్డు కౌన్సిలర్ కోన దని కుమార్, నల్లబోతుల శ్రీనివాస రావు వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో కత్తి వెంకటకృష్ణ, నాగమణిలో పుత్రిక చిరంజీవి భావన పుష్పాలంకరణ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనాధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్, పగిడిపల్లి ఆడిములం శ్రీనివాస రావు, సిద్ధం శెట్టి సందీప్, మొదలవారు పాల్గొని ఆశీర్వదించారు.





## క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా జరిగినది . ఈ కార్యక్రమంలో కార్పెంటర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మాచారి , ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజ కుమార్ , కోశాధికారి తాటికొండ రవీంద్ర చారి మరియు గౌరవాధ్యక్షులు గౌరవ సలహాదారులు కొమరగిరి రామాచారి , దేశరాజు వెంకటేశ్వర్లు , అనుగోజు శ్రీనివాసరావు , గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహ రావు , 19వ డివిజన్ కార్పొరేటర్ శాఖమూరి వెంకన్న , అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.వి.కే. శాస్త్రి లు పాల్గొన్నారు . తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నగర అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు . అధ్యక్షులు వారు మాట్లాడుతూ కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యాలయం కోసం 500గజాల స్థలం కోరుతూ వినతిపత్రం అందజేశారు . ఖమ్మం నగరంలో కార్పెంటర్స్ కి ఇందిరమ్మ ఇల్లు 10 లక్షల వరకు ప్రమాద బీమా , బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలని గౌరవ అతిధులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ కు విజ్ఞప్తి చేశారు.

## అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

మధిర, కెరటం న్యాయ ప్రతినిధి

శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుండి బాల రాముడి దగ్గర పూజింపబడిన అక్షింతలతో శోభాయాత్ర చేపట్టిన భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి- మధిర వారి దేవాలయం నుండి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా బాల రాముడు దగ్గర పూజింపబడిన అక్షింతలు భక్తులు పట్టణ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించినారు. ఈ సందర్భంగా అక్షింతలు పంపిణీలో భాగంగా కలశం తల పైన పెట్టుకుని భక్తులు, ప్రతి ఇంటి గడపకు వచ్చి అక్షింతలు పంపిణీ చేస్తారు ఇచ్చిన అక్షింతలు దైవ మందిరంలో పెట్టి పూజించి జనవరి 22 స్వామి వారి ప్రాణ ప్రతిష్ట రోజున సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి రెండు దేవుని మందిరంలో, రెండు (కుడి, ఎడమ) గడపకు, ఒకటి తులసికోటలో పెట్టి భక్తితో పూజించి అక్షింతలు తలమీద స్వీకరించాలని ఇది మన స్వాభిమానం, దేశ ప్రతిష్ట, జాతి గౌరవం, పెంపొందించేలా ప్రతి ఒక్కరు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మాదిరాజు దుర్గాప్రసాద్ వనం వెంకట వరప్రసాద్ మదిర రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు కురువెళ్ళ కృష్ణ పాపట్ల రమేష్, కుంచెం కృష్ణారావు, సిరివేలు సాంబశివరావు, శివరాజు శ్రీనివాసరావు, వెచ్చ రంగారావు, దాచేపల్లి మణి ,బాబ్ల, కాజా శ్రీనివాసరావు, పద్ధతి సురేష్, భక్తులు పాల్గొన్నారు.









### అయోధ్య రాములవారి అక్షింతల

# శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు









**మధిర, కెరటం న్యాయ ప్రతినిధి**

శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుండి బాల రాముడి దగ్గర పూజింపబడిన అక్షింతలతో శోభాయాత్ర చేపట్టిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి- మధిర వారి దేవాలయం నుండి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా బాల రాముడు దగ్గర పూజింపబడిన అక్షింతలు భక్తులు పట్టణ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించినారు. ఈ సందర్భంగా అక్షింతలు పంపిణీలో భాగంగా కలశం తల పైన పెట్టుకుని భక్తులు, ప్రతి ఇంటి గడపకు వచ్చి అక్షింతలు పంపిణీ చేస్తారు ఇచ్చిన అక్షింతలు దైవ మందిరంలో పెట్టి పూజించి జనవరి 22 స్వామి వారి ప్రాణ ప్రతిష్ట రోజున సాయంత్రం ఐదు దీపాలు వెలిగించి రెండు దేవుని మందిరంలో, రెండు (కుడి, ఎడమ) గడపకు, ఒకటి తులసికోటలో పెట్టి భక్తితో పూజించి అక్షింతలు తలమీద స్వీకరించాలని ఇది మన స్వాభిమానం, దేశ ప్రతిష్ట, జాతి గౌరవం, పెంపొందించేలా ప్రతి ఒక్కరు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మాదిరాజు దుర్గాప్రసాద్ వనం వెంకట వరప్రసాద్ మదిర రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు కురువెళ్ళ కృష్ణ పాపట్ల రమేష్, కుంచెం కృష్ణారావు, సిరివేలు సాంబశివరావు, శివరాజు శ్రీనివాసరావు, వెచ్చ రంగారావు, దాచేపల్లి మణి, బాబ్జ, కాజా శ్రీనివాసరావు, పద్ధతి సురేష్, భక్తులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన ప్రారంభించిన

# తహసిల్దార్



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డ్ లో సాయిబాబా గుడి పక్కన రోడ్లో కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు మరియు తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమమును ప్రారంభించిన మధిర తహసిల్దార్ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత ఐదు గ్యారెంటీ పథకాలకి సంబంధించి అర్హులైన పేదల నుండి ఒకే దరఖాస్తు ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, కావున 3 వ వార్డు ప్రజలు ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోగలరని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 15 వార్డు కౌన్సిలర్ కోన దని కుమార్, నల్లబోతుల శ్రీనివాస రావు వార్డ్ ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గూడెల్లి వైకుంఠం సేవలు

# మరువలేనివి



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

గూడెల్లి వైకుంఠం సేవలు మరువలేనివని మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు అన్నారు బుధవారం మధిరలో జరిగిన గూడెల్లి వైకుంఠం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గూడేల్లి నాగరాజుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోనా ధని కుమార్ దారా బాలరాజు, షేక్ జహంగీర్, యన్నం కోటేశ్వరావు, ఎర్రగుంట రమేష్, గుండె మెడ బాలాజీ, సిద్ధంశెట్టి సందీప్, బిట్రా ఉద్దండయ్య, కోట దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్ ను ఆవిష్కరించిన

# తుమ్మల యుగంధర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ఖమ్మం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ కార్పెంటర్స్ అసోసియేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా జరిగినది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ అసోసియేషన్ ఖమ్మం అధ్యక్షులు బాణాల వీర బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజ కుమార్, కోశాధికారి తాటికొండ రవీంద్ర చారి మరియు గౌరవాధ్యక్షులు గౌరవ సలహాదారులు కొమరగిరి రామాచారి, దేశరాజు వెంకటేశ్వర్లు, అనుగోజు శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహ రావు, 19వ డివిజన్ కార్పొరేటర్ శాఖమూరి వెంకన్న, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి.వి.కే. శాస్త్రి లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు నగర అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. అధ్యక్షులు వారు మాట్లాడుతూ కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యాలయం కోసం 500గజాల స్థలం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఖమ్మం నగరంలో కార్పెంటర్స్ కి ఇందిరమ్మ ఇల్లు 10 లక్షల వరకు ప్రమాద బీమా, బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలని అతిథులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్ కు విజ్ఞప్తి చేశారు.